విశాలాంధ్ర



తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 03, డిసెంబరు, 2025 8 పేజీలు

మహిళలకు అండగా సఖి వన్ స్టాప్ సెంటర్

వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: ఆపదలో ఉన్న మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్‌లో సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో హింసకు గురయ్యే మహిళలు ఎవరైనా సరే తిరుపతి గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన సఖి వన్ స్టాప్ సెంటర్‌ను ఆశ్రయించాలన్నారు. మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్, లీగల్ సహాయం, పోలీసు సహాయం, వైద్య సేవలు, తాత్కాలిక శరణాలయం అందుబాటులో ఉంటాయన్నారు. అత్యవసర సమయంలో ఉమెన్ హెల్ప్‌లైన్ 181 ద్వారా కూడా సేవలు పొందవచ్చని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సూళ్ళూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, క్లీన్ అండ్ గ్రీన్ చైర్మన్ సుగుణమ్మ, డీఆర్‌ఓ నరసింహులు, ఐసిడీఎస్ పీడీ వసంత బాయి తదితరులు పాల్గొన్నారు.

హైవేపై మామిడి రైతుల బైఠాయింపు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని మామిడి గుజ్జు పరిశ్రమల అన్యాయ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మామిడి రైతులు సోమవారం హైవేపై బైఠాయించి నిరసన తెలిపారు. దీనితో కిలోమీటర్ల పొడవున వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు గంటకు పైగా ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడింది. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై రామ్మోహన్, తాసిల్దార్ పి.శ్రీనివాసులు, ఆర్డీవో ఎం. శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ శ్రీధర్ నాయుడు, డీఎస్పీ సాయినాథ్, రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.రైతు నాయకులు మాట్లాడుతూ మామిడి గుజ్జు పరిశ్రమలు కిలోకు కేవలం 5 రూపాయల మాత్రమే ఇస్తామంటూ ఇప్పటి వరకు చెల్లింపులు నిలిపివేశాయని పేర్కొన్నారు. ప్రభుత్వం మాత్రం కూటమి పాలనలో భాగంగా రైతులకు మద్దతుగా కిలోకు 4 సబ్సిడీగా వారి ఖాతాల్లో గత నెలలోనే జమ చేసినప్పటికీ, పరిశ్రమల యాజమాన్యం తమ వంతు చెల్లింపులు ఇవ్వకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు మామిడి గుజ్జు పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకుని రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉద్రిక్తం చేస్తామంటూ హెచ్చరించారు. గుడిపాల ప్రాంతంలో ఈ నిరసన పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది.

పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు.

విశాలాంధ్ర -తిరుపతి : పోరాటాల ద్వారానే అన్నీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు స్పష్టం చేశారు.మంగళవారం మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిపిఐ పార్టీ సభ్యుల రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు పి. మహేంద్ర అధ్యక్షతన బైరాగి పట్టెడ లోని సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ శిక్షణా తరగతులకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ, కార్మిక, కష్టజీవుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు అవశ్యమని అన్నారు. కార్మికుల పనిగంటలు తగ్గింపు కోసం అనేక పోరాటాలు చేయడానికి కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిస్టు ప్రణాళిక ఉపయోగ పడిందన్నారు 1925 డిసెంబర్ 26వ తేదీన కమ్యూనిస్టు పార్టీ కాన్పూర్ లో ఆవిర్భవించిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రధాన ఎజెండా బ్రిటీష్ పాలకులు భారత దేశాన్ని వదిలి పోవాలని, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం నినాద మిచ్చి పోరాడిందన్నారు . దేశంలో అనేక రాజకీయ పార్టీలు పుట్టుకొస్తు న్నాయి అధికారం లేకపోతే కనుమరుగవుతున్నాయి అన్నారు. ప్రాంతీయ పార్టీలు అన్నీ కేవలం అధికారం కోసం పుట్టినవే... ప్రజల కోసం నిరంతరం రాజీలేని పోరాటం చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం, కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు కోసం కార్మిక సంఘాల ను ఐక్య పరచి పోరాడేది సిపిఐ అని స్పష్టం చేశారు. ఎస్వీ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ కె వి రమణ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రతి పార్టీ సభ్యులు సైద్ధాంతికంగా రాజకీయంగా ఎదగాలని అందుకు అవసరమైన చైతన్యం కలిగి ఉండాలని, అలాంటి చైతన్యం కావాలంటే మార్క్సిజం ను అధ్యయనం చేయాలని సూచించారు. ఈ శిక్షణా తరగతులు ప్రారంభానికి ముందుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య పార్టీ ఉద్యమ గీతాలను ఆలపిం చారు. ఈ శిక్షణా తరగతుల లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె రాధాకృష్ణ, జె విశ్వనాథ్, శాఖ కార్యదర్శిలు పి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ తిరుపతికి తోడ్పాటు అవసరం

త్వరలో శెట్టిపల్లి పట్టాలు
జిల్లా అభివృద్ధిపై మంత్రి విస్తృత సమీక్ష
తుఫాను నివారణలో జిల్లా సమర్థత ప్రతిఫలించింది. కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుపతిని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా విస్తరించే కీలక దశలో ప్రజాప్రతినిధుల నుండి సంపూర్ణ సహకారం అందాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని విసి హాల్లో నిర్వహించిన జిల్లా సమీక్షా సమావేశంలో మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. తిరుపతి జిల్లా అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. ప్రస్తుతం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ 30.174 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉండగా, సమగ్ర అభివృద్ధి దృష్ట్యా మరింత 270.23 చదరపు కిలోమీటర్ల అదనపు విస్తరణ అవసరమని చెప్పారు. ఇందుకోసం ప్రజాప్రతినిధుల సహకారం అత్యవసరమని స్పష్టం చేశారు. శెట్టిపల్లి సమస్యను ప్రభుత్వం దీర్ఘకాలికంగా పరిష్కరించిందని, నిర్ణీత గడువులోగా లబ్ధిదారులకు పట్టాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. 2026 జనవరిలో జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్‌ను మరింత ఆకర్షణీయంగా నిర్వహించాలని సూచించారు. అందరికీ ఇల్లు స్కీమ్‌లో భాగంగా భూ సేకరణ ప్రతిపాదనలను వెంటనే ప్రభుత్వానికి పంపించాలని, టిడ్కో ఇళ్ల సమస్యలపై సంబంధిత మంత్రులతో చర్చించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.తిరుపతి నియోజకవర్గంలోని 22ఏ భూములపై ఎండోమెంట్స్‌కు సంబంధం లేకుంటే వాటిని జాబితా నుంచి తొలగించే చర్యలు చేపడతామని తెలిపారు. సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయాల నిర్మాణం, పలు మండల కార్యాలయాల మరమ్మతులకు రాబోయే బడ్జెట్‌లో నిధులు కేటాయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూజిల్లాలో మొంతా తుఫాను సమయంలో తీసుకున్న చర్యలను వివరించిన కలెక్టర్ మొత్తం 36 రిలీఫ్ క్యాంపుల్లో 627 కుటుంబాలకు 156.75 క్వింటాళ్ల బియ్యం, 4,098 మత్స్యకార కుటుంబాలకు 2,049 క్వింటాళ్లు, 2,295 చేనేత కుటుంబాలకు 1,147.50 క్వింటాళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న 70 రోడ్లను నాలుగు రోజుల్లోనే పునరుద్ధరించామని వివరించారు. శెట్టిపల్లి ప్రణాళిక సిద్ధమైందని, ఈ నెల 22లోగా అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. గ్రేటర్ తిరుపతి ఏర్పాటు కోసం 10 లక్షల జనాభా అవసరమని,

2

తిరుచానూరులో 104 సేవలు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో 104 సేవలు నిర్వహించారు. నెలసరి అంటెనేటల్ కేర్, రక్తపోటు, షుగర్ తదితర సాధారణ ఆరోగ్య పరీక్షలు విస్తృతంగా అందించబడగా, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని డా.ఆర్. సుకన్య నేతృత్వంలో వైద్య బృందం నిర్వహించగా, సూపర్వైజర్ కృష్ణప్రియ పర్యవేక్షణలో

2లో

దళితవాడకు వెళ్లే దారిని అడ్డుకుంటున్న వారిపై

కలెక్టర్ చర్యలు తీసుకోవాలి:డిహెచ్‌పిఎస్

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు జిల్లా,ఐరాల మండలం, గాజుల పల్లె గ్రామానికి మరియు దళితవాడ గ్రామ ప్రజలకు 1983 సం లో రెవిన్యూ అధికారులు సబ్ డివిజన్ చేసి ఏర్పాటు చేసిన దారిని అడ్డుకుంటున్న కొంతమంది అగ్రకులస్తులపై జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకొని 42 సంవత్సరాల క్రితం రెవెన్యూ అధికారులు సబ్ డివిజన్ చేసిన దారిని గుర్తించి దారి ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని గాజులపల్లె మహిళలు జిల్లా కలెక్టర్ గారికి సమర్పించారుఈ సందర్భంగా దళిత

2లో

గ్రేటర్ తిరుపతికి తోడ్పాటు అవసరం

(మొదటి పేజీ తరువాయి) తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు, ఆర్‌సీ పురం పరిధిలోని 63 గ్రామపంచాయతీల విలీన ప్రతిపాదనను ప్రభుత్వం పంపినట్లు తెలిపారు. వాటిలో 13 గ్రామాలు మాత్రమే ఆమోదం తెలిపినట్లు చెప్పారు. హతీ రాంజీ మఠంపై నివేదికను ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు, స్వర్ణముఖి నది, తొండవాడ ప్రాంతాల్లో జరుగుతున్న ఆక్రమణలపై సర్వే వేగవంతం చేసినట్లు వివరించారు. సింహాచలం కండ్రిగ గ్రామ డీకేటీ పట్టాలపై కోర్టు సూచనల నేపథ్యంలో 200 ఎకరాల భూమిని ప్రత్యామ్నాయంగా అందించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. నియోజకవర్గంలో కాలేజీల అవసరం, రైతులకు వరి విత్తనాల కొరత, గోకులం షెడ్ల మంజూరులో ప్రభుత్వం మంచి పేరు తెచ్చుకున్నందున వాటిని మరింత పెంచాలని కోరారు. రేణిగుంట మండలాన్ని మొత్తం గ్రేటర్ పరిధిలో చేర్చాలనీ, ప్రజలపై భారం పడకుండా 10 ఏళ్ల మారిటోరియమ్ విధించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని జగనన్న లేఅవుట్లను రద్దు చేసి అక్కడి వారికి 3 సెంట్ల స్థలాలు కేటాయించాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా తొండమనాడు%-%శ్రీకాళహస్తి లింక్ రోడ్డును నిర్మించాలి, శ్రీకాళహస్తి పరిధిలో పోలీస్ స్టేషన్లను అప్‌గ్రేడ్ చేయాలి అని సూచించారు. సత్యవేడు ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. .తిరుపతి ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అనేక కాలనీలు 22ఏ సరిగా పరిష్కారం లేకుండా ఉన్నాయని వివరించారు. సూలూరు పేట ఎమ్మెల్యే మాట్లాడుతూ పిజీఆర్ఎస్ కార్యక్రమంలో భూ సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, ఓజీ.పెళ్లకూరు, తడ మండలాల్లో ప్రభుత్వ భూములను సర్వే చేసి ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలి అన్నారు. మేనకూరు సెజ్‌లో ఆక్రమణలు తొలగించాలి అని కోరారు. వెంకటగిరి ఎమ్మెల్యే తమ నియోజకవర్గంలో 1000 ఎకరాల భూమి అందుబాటులో ఉందని, అక్కడ సెజ్ ఏర్పాటు చేసి పరిశ్రమలను తీసుకురావాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు పెరిగాయని, మొత్తం 42 బ్లాక్ స్పాట్లు గుర్తించామని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ఈ నెల 5న మెగా పేరెంట్ మీట్ 3.0 నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, జిల్లా యంత్రాంగం కలిసి పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ చక్రవర్తి, సిపాయి సుబ్రహ్మణ్యం, చంద్రగిరి, సూళ్లూరుపేట, తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, గూడూరు ఎమ్మెల్యేలు పులిపర్తి నాని, అరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్ రెడ్డి, నెలవల విజయశ్రీ, కోనేటి ఆదిమూలం, రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, జిల్లా అధికారులు, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయ, పశుసంవర్ధక, టూరిజం, సివిల్ సప్లై తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

తిరుచానూరులో 104 సేవలు

(మొదటి పేజీ తరువాయి)సిహెచ్ఓ కరిష్మా, ఏఎన్ఎం కుమారి, ఆశా వర్కర్లు టీ. జ్యోతి, ఎస్.జ్యోతి కలిసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. గర్భిణీల ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, సాధారణ వైద్య సలహాలు వంటి సేవలు అందించారు. ఈ ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ద్వారా గ్రామీణుల ఆరోగ్య సంరక్షణ మరింత బలోపేతం అవుతోందని ఆరోగ్య సిబ్బంది తెలిపారు.

కలెక్టర్ చర్యలు తీసుకోవాలి:డిహెచ్‌పిఎస్

(మొదటి పేజీ తరువాయి)సమితి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. నాగరాజు, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దాసరి చంద్ర లు మాట్లాడుతూ గాజులపల్లె దళితవాడ దారి ఏర్పాటుకు 1983 సంవత్సరంలో సంబంధిత రెవెన్యూ అధికారులు సర్వే చేసి సబ్ డివిజన్ చేశారని గత 42 సంవత్సరాలు కావస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారులు సీసీ రోడ్డు ఏర్పాటు చేయకుండా రాజకీయ ఒత్తిడికి తలవొగ్గి నిర్లక్ష్యం గా వ్యవహరించడమే కాకుండా జాప్యం చేయడాన్ని నాయకులు తీవ్రంగా విమర్శించారు. గాజులపల్లి గ్రామానికి సంబంధించిన కొంతమంది అగ్రకులస్తులు కన్నయ్య నాయుడు, మురళి నాయుడు అడ్డు తగులుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారుఈ విషయాన్ని ఐరాల మండల తాసిల్దార్ గారికి ఫోన్ ద్వారా గ్రామస్తులు తెలియజేయడంతో తాసిల్దార్ గారు మీరు మీరు అడ్జస్ట్ చేసుకుంటే మేము వచ్చి దారిని ఏర్పాటు చేస్తాం మని చెప్పడం ఎంతవరకు న్యాయమని తాసిల్దార్ గారిని ప్రశ్నించారుగాజులపల్లె దళితులు పడుతున్న ఇబ్బందులను 01.12.2025 న సోమవారం జిల్లా కలెక్టర్ గారికి ప్రజా సమస్యల పరిష్కారం విభాగంలో గాజులపల్లి దళితవాడ మహిళలు వినతి పత్రం సమర్పించడంతో జిల్లా కలెక్టర్ గారు వెంటనే కిందిస్థాయి అధికారిని పిలిపించి స్వయంగా మీరే గాజులపల్లికు వెళ్లి దళితవాడ గ్రామ ప్రజలకు దారిని కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గోపీనాథ్, మణి, రఘు, కుమార్ స్వామి,ప్రభాకర్ గాజులపల్లి దళితవాడ గ్రామస్తులు రేఖ, లక్ష్మి, జయంతి, గీతా, చిట్టెమ్మ లక్ష్మమ్మ గోవిందమ్మ హేమావతి పట్టాభి రజిని జయంతి కోమల రేఖ గీత మంజుల వీరమ్మ,గోవిందమ్మ,దేవి రాణమ్మ కస్తూరి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-పిచ్చాటూరు : తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలంలో గంజాయి సరఫరా చేసే తమిళనాడుకు చెందిన ఇద్దరిని పిచ్చాటూరు ఎస్సై వెంకటేశ్వర్లు మంగళవారం అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద ఉన్న 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తమిళనాడుకు చెందిన యువకుడు మనోజ్ కుమార్, మహిళ శకుంతల నన్ను ఎవరు అనకాపల్లి నుండి పిచ్చాటూరు మండలం మీదగా చెన్నైకి తరలిస్తుండగా తమ పోలీసుల బృందంతో అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా తిరుపతి రూరల్ మండలం తనపల్లిలోని శ్రీ వాత్సల్ గురుకుల విద్యాలయంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, తిరుపతి పర్యావరణ ఇంజనీరు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యాలయం అకాడమిక్ కో-ఆర్డినేటర్ శైలజ, ప్రిన్సిపల్ కె.దుర్గారావు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన పర్యావరణం అందించడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. కాలుష్యానికి దారితీసే కారణాలు, వాటి నియంత్రణలో సమాజం పోషించాల్సిన బాధ్యతలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ ఇంజనీరు వి. మదన మోహన రెడ్డి విద్యార్థులతో మాట్లాడారు. జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం ఎందుకు పాటిస్తారో వివరించిన ఆయన, భోపాల్ గ్యాస్ విషాదం మానవాళికి కలిగించిన లోతైన మానవ నష్టాలను గుర్తుచేశారు. అలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పరిశ్రమలు ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన భద్రతా చర్యలను వివరించారు. ప్రతి వ్యక్తి తన రోజువారీ జీవితంలో చిన్న చిన్న అలవాట్ల ద్వారా పర్యావరణ రక్షణకు చేయగల సహకారాన్ని గుర్తుచేస్తూ, చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, మొక్కలు నాటడం వంటి అంశాలను ప్రాధాన్యంగా వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి

పంపిణీ చేసిన గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర-పుత్తూరు :చెన్నై రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్ నందు బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ అవసరం కోసం ప్రభుత్వం ద్వారా ఆర్థికసాయం అందించి సాయపడాలని శాఖమూరి మేధస్వి తల్లిదండ్రులు సోమవారం నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కలిసి విజ్ఞప్తి చేశారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి తన రెఫరల్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి కు దరఖాస్తు పంపారు. ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ రెఫరల్ తో అప్లై చేసిన 24 గంటల్లో ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయం మంజూరు చేసింది. చెన్నైలోనే ఓ ప్రైవేట్ చికిత్స పొందుతున్న చిన్నారికి ఈ ఐదు లక్షలను నేరుగా వైద్యశాలకు అందేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారు. వారి కుటుంబసభ్యులు ఆపదలో ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు.

కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర -పిచ్చాటూరు : తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజక వర్గం, పిచ్చాటూరు మండలం నీరువాయి గ్రామంలో మంగళవారం వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు కె.వి చలపతిరాజు, రమేష్ రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణతో పేదలకు వైద్య విద్య అందకుండా పోతుందని ఈ ప్రతిపాదనను విరమించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశులు, తోపయ్య, సచివాలయ కన్వీనర్ గోవిందస్వామి, కరుణామూర్తి, పళ ణి, వెంకటాచలం, షెడ్డు, లడ్డు మోహన్, అశోక్, మేష, చార్లెస్, చంద్రన్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ధర్మరాజుల గుడి వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం

త్వరితగతిన చేపట్టాలి:ఎంపి

విశాలాంధ్ర-పుత్తూరు : గేటు పుత్తూరు మరియు పరిసర గ్రామాల ప్రజల చిరకాల కోరిక అయిన ధర్మరాజుల గుడి వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి విత్ ర్యాంప్ నిర్మాణంపై చర్యలు వేగవంతం చేయాలని మాజీ మంత్రివర్యులు ఆర్కే రోజా సూచించినట్టు తెలిసింది. 2023 ఆగస్టు 16న రోజా, ఎంపీ గురుమూర్తితో కలిసి ఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఫుట్‌ఓవర్ బ్రిడ్జి కోసం అధికారికంగా అభ్యర్థించిన ప్రతికీ, నిర్మాణం ఆలస్యమవుతుండడంతో స్థానికులుతీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలల్లో ధర్మరాజుల గుడి వద్ద రైల్వే క్రాసింగ్‌లో జరిగిన ప్రమాదాల్లో సుమారు 13 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల రోజా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలను నివారించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రోజా ఆదేశాల మేరకు, స్థానిక ప్రతినిధులు మంగళవారం ఎంపీ గురుమూర్తిని కలిసి పరిస్థితిని వివరించి, కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఫుట్‌ఓవర్ బ్రిడ్జి విత్ ర్యాంప్ నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని కోరారు. ప్రజల ప్రాణాలతో సంబంధం ఉన్న ఈ కీలక సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

అంబేద్కర్ వర్ధంతి సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం,ఐరాల మండల కేంద్రంలోని దళిత బహుజన నాయకుల పిలుపు ఐరాల మండల కేంద్రంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సభ సందర్భంగా ఐరాల మండలంలోని దళిత బహుజన గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయి బహుజన బాంధవుడు బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళి అర్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐరాల మండల కేంద్రంలోని సంత వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మరమ్మత్తుల పనులు జరుగుతున్నాయి. ప్రజలందరూ కూడా సహకారం అందించి డిసెంబర్ 6వ తేదీ అంబేద్కర్ వర్ధంతిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత నాయకులు ,.సురేంద్రబాబు, వెంకటస్వామి,.దొరబాబు, .రామచంద్ర,కిషోర్ కుమార్, ధనంజయ,. మునిరాజా,మహీధర్,తదితరులు పాల్గొన్నారు

బత్తినయ్యకోనలో తప్పిపోయిన భక్తులు

అధికారుల చొరవతో క్షేమంగా ఇంటికి

ఊపిరి పీల్చుకున్న బంధువులు

విశాలాంధ్ర- ఏర్పేడు: మండలంలోని బత్తినయ్య కోనలో తప్పిపోయిన భక్తులు మంగళవారం సాయంత్రం బయటపడ్డారు. ఇంటికి చేరుకోవాల్సిన బంధువులు రాక పోవడంతో శ్రీకాళహస్తికి చెందిన బంధువులు ఆందోళన చెందారు. ఈ సమాచారాన్ని అధికారులకు తెలిపారు. శ్రీకాళహస్తికి చెందిన చిలకా కృష్ణ కుటుంబ సభ్యులు సోమవారం ఏర్పేడు మండలంలోని బత్తినయ్య కోనకు వెళ్లారు. మనవడి పుట్టు వెంట్రుకలు తీయడానికి కుటుంబ సభ్యులు వెళ్లారు. కొందరు సోమవారం సాయంత్రానికి తిరిగి శ్రీకాళహస్తికి చేరుకున్నారు. 15 మంది భక్తులు మాత్రం రాత్రికి అక్కడే బస చేసి తిరిగి మంగళవారం ఇంటికి వస్తామని చెప్పారు. మంగళవారం మధ్యాహ్నంకు కూడా బంధువులు తిరిగి రాలేదు. అదే కాకుండా వర్షం పడుతూనే ఉండడంతో కొండపైన ఉన్న వాగులు, వంకలు పొంగి పొర్లాయి. మెట్ల దారి గుండా కాకుండా మరోదారిలో వెళ్లడంతో దారి తప్పారు. ఏర్పేడు తహసీల్దారు భార్గవి, ఎంపీడీవో సౌభాగ్య, పోలీసులు మధ్యాహ్నం తర్వాత వెతుకులాట ప్రారంభించారు. పోలీసులు గ్రామస్తుల సహకారంతో భక్తులను వెతికే కార్యక్రమం చేపట్టారు.

In the Court of the Honourable Prl. Senior Civil Judge at : Karimnagar
O.S.No. 1019 of 2025
Between :
Saraswathi Sanakasananda Swamy ... **Plaintiff**
and
Athithi Maharaj ...**Defendant**

SUMMONS

To, Athithi Maharaj, S/o Eshwaraiah, aged : 34 Years, Occ: Agriculture, R/o. 179, B.C. Colony, Madaphalam Village, Gunapadu Mandal, Tirupathi Dist., A.P. 524402 ...**Defendant**

Whereas, the above named Plaintiff has filed a Suit for cancellation of sale deed bearing document no. 3519/2024 dt. 14/08/2024 and not interfere with the Plaintiff's Possession and Enjoyment of the suit schedule property. You are hereby Summoned to appear before this Hon'ble court in person or your Advocate on 10/12/2025 at 10:30 AM. In default of your appearance, the suit will be heard and determined in your absence.

// By order of the Court //

Dr. S.Sai Prasad, Advocate, Flat No. G2-A. H.No. 2-2-647/3/3/1. Sai Brindavan Residency, Bagh Amberpet, Hyderabad. 13. **Cell: 9849013278, 9441207961.** E-mail: ssp_63@yahoo.in

నేటి నుండి వీధికుక్కల ఏరివేత

పెంపుడు కుక్కలను భద్రపరుచుకోండి: ఈవో నరేష్

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర - వి. కోట: మండల కేంద్రమైన వి. కోట మేజర్ పంచాయతీలో వీధికుక్కల ఏరివేతకు పంచాయతీ అధికారులు ఎట్టకేలకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈనెల 11 న విశాలాంధ్ర పత్రికలో వచ్చిన బాబోయ్ వీధికుక్కలు.. దొరికితే వదలవు పిక్కలు.. అనే వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. కాగా ఈ విషయమై స్పందించిన పంచాయతీ అధికారులు కుక్కలను నియంత్రించేందుకు చర్యలకు ఉపక్రమించారు. పంచాయతీ కేంద్రంలో విపరీతంగా పెరిగిన వీధి కుక్కలు ఎక్కడ చూసినా పదుల సంఖ్యలో సమూహాలుగా ఏర్పడి సంచరిస్తుంటాయి. ముఖ్యంగా మాంసపు దుకాణాల వద్ద నుండి ప్రారంభమయ్యే వీటి దిన చర్య అనంతరం పాఠశాలలు, కల్యాణ మండపాల వద్ద కలియ తిరుగుతూ పిల్లల్ని పెద్దల్ని భయ భ్రాంతులకు గురి చేస్తుంటాయి. జాతీయ ప్రధాన రహదారుల పైకి అడ్డదిడ్డంగా తిరుగుతూ ద్విచక్ర వాహనాలకు అడ్డు తగిలి ప్రమాదాలకు గురిచేసి అనేక మందిని గాయాల పాలు చేస్తుంటాయి. కొన్ని సార్లు మనుషుల పై దాడికి ప్రయత్నిస్తుంటాయి. వీటివల్ల ప్రజలకు ఏలాంటి హాని, ప్రమాదాలు జరగకుండా ఉండాలని ముందస్తు చర్యల్లో భాగంగా పంచాయతీ కేంద్రంలోని వీధికుక్కలను ప్రాణాలతో పట్టుకొని జన సంచారం లేని ప్రదేశాలకు ప్రదేశాలకు తరలించనున్నట్లు పంచాయతీ సర్పంచ్ లక్ష్మమ్మ, కార్యదర్శి ఎస్. నరేష్ లు తెలిపారు. వీధికుక్కలను పట్టే సమయంలో పంచాయతీలో ఎవరైనా ఇళ్లల్లో కుక్కలను పెంచుకుంటూ ఉంటే అలాంటి పెంపుడు కుక్కలను ఆయా యజమానులు వాటిని ఇళ్లలో కట్టి పెట్టుకోవాలన్నారు. అంతేకాక కుక్కలకు సరైన వాక్సినేషన్ లు చేయించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలన్నారు.

హంద్రీనీవా కాలువలో పడి మహిళ మృతి

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలం మటమ్ పంచాయతీ సంతూరు గ్రామానికి చెందిన ఆనందప్ప భార్య గంగమ్మ (40)ప్రమాదవశాత్తు కాలుజారి హంద్రీనీవా కాలవలో పడి మృతి చెందింది.గ్రామ సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్దకు వెళ్లి బట్టలు ఉతుకుతుండగా ప్రమాదవశాత్తు జారి పడిపోవడంతో మరణించడం జరిగినట్లు బంధువులు తెలియజేశారు.మృతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినది.రాళ్లబుద్దుకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎలక్ట్రిక్ ఆటోల పంపిణీ

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలంలోని 23 పంచాయితీలకు 80.5 లక్షలు విలువైన 23 ఎలక్ట్రికల్ ఆటోలను కేటాయించారు.ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శులకు వీటిని అందజేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో ప్రతి పంచాయతీకి ఆటోలను ఇచ్చారన్నారు.ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దేం దుకు అధికారులు ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలన్నారు.

వార్డు మెంబర్ భర్త అనారోగ్యంతో మృతి

నివాళులర్పించిన జెడ్పీ ఛైర్మన్

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ బగళనత్తం గ్రామానికి చెందిన వైసీపీ మహిళా నాయకురాలు, వార్డు మెంబర్ లక్ష్మమ్మ భర్త వైసీపీ సీనియర్ నాయకులు సంపంగి రెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు విషయం తెలుసుకున్న జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు ఏ వాసు బగళనత్తం గ్రామానికి చేరుకుని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించి అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి, పెనువేలు సింహ, బందార్లపల్లి సర్పంచ్ రాజగోపాల్, ఎంపిటిసి లు, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పొంగి పొర్లుతున్న కాలువలు

విశాలాంధ్ర - దొరవారి సత్రం : బంగాళాఖాతంలో లేచిన వాయుగుండం తీవ్ర తుఫానుగా మారి నాలుగు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, వంకలు, నదులు కాలువలు పొంగిపొ తున్నాయి. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోని తనియాలి గ్రామ సమీపంలో ఉన్న కాలంగి బ్రిడ్జి నీటిమయం అయింది. దీంతో బూదూరు, తనియాలి, మంగ నెల్లూరు తదితర గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలైన బురదమడుగు, తల్లంపాడు, లింగం పాడు, అక్కారపాక, తదితర గ్రామాల్లో వరద నీరుతో వరి పంట నీటి మునిగింది.

తిరుపతి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కీలక సూచనలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి,రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ హాజరయ్యారు.ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. సమావేశంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలోని పలు సమస్యలను ప్రస్తావించారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవాలను కూడా ఘనంగా నిర్వహించాలని ప్రతిపాదించారు.తిరుచానూరు ఆలయానికి మాస్టర్ ప్లాన్ అప్రోచ్ రోడ్స్ త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే తిరుపతి చుట్టుపక్కల పాడిపేట, తనపల్లి, రామాపురం బ్రిడ్జిలను కూడా నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. తుమ్మలగుంట, అవిలాల, పేరూరు, పరిసర ప్రాంతాల్లోని మఠం భూములను టీటీడీ కోసం లీజు ద్వారా అందజేయాలని, అందిన ఆదాయాన్ని మఠం వారికి సమకూర్చాలని ఆయన సూచించారు.పాకాల, చిన్నగొట్టిగల్లు, తిరుపతి గ్రామీణ మండలాల్లో పెరికబలిజ కులస్తులకు క్యాస్ట్ సర్టిఫికేట్లు ఇవ్వనందున, వీటిని మంజూరు చేయాలని ఆయన మంత్రి,జిల్లా కలెక్టర్ కి తెలియజేశారు. రామచంద్రాపురం మండలం సర్వేనెంబర్ 28,96 లోని 200 ఎకరాల భూమిలో సుమారు 7000 పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కి సూచించారు. విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలపై ఆయన తెలిపారు. పాకాల మండలంలో విద్యుత్ ఘాతంలో మరణించిన వ్యక్తికి ఇంకా కాంపెన్సేషన్ అందలేదని, దీపం పథకం ద్వారా లబ్ధిదారులకు అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరికి లబ్ధి అందించమని సూచించారు. పేరూరు చెరువులోని నీటిని గ్రావిటీ పంప్స్ ద్వారా తుమ్మలగుంట మీదుగా అవిలాల చెరువులోకి అనుసంధానం చేయాలని ఆయన సూచించారు.ఖనిజవనరుల శాఖకు చెందిన అభివృద్ధి పనుల్లో వాడే గ్రావెల్‌కు డీ.పి. అనుమతులు త్వరితగతిన పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఈ అన్ని అంశాలను దృష్టిలో ఉంచి, అవసరమైన చర్యలు తక్షణమే చేపడతారని హామీ ఇచ్చారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా తిరుపతి రూరల్ మండలం తనపల్లిలోని శ్రీ వాత్సల్ గురుకుల విద్యాలయంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, తిరుపతి పర్యావరణ ఇంజనీరు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా విద్యాలయం అకాడమిక్ కో-ఆర్డినేటర్ శైలజ, ప్రిన్సిపల్ కె.దుర్గారావు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పరిశ్రమలు ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన భద్రతా చర్యలను వివరించారు.ప్రతి వ్యక్తి తన రోజువారీ జీవితంలో చిన్న చిన్న అలవాట్ల ద్వారా పర్యావరణ రక్షణకు చేయగల సహకారాన్ని గుర్తుచేస్తూ, చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, మొక్కలు నాటడం వంటి అంశాలను ప్రాధాన్యంగా వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీపురంలో కాలువ భూమి చదును

అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం అవిలాల లెక్కదాఖలా గాంధీ పురం పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 11 లో ఉన్న కాలువ భూమిలో కొందరు వ్యక్తులు జేసీబీ సాయంతో చదును పనులు, ముళ్ల చెట్లను తొలగించారు.ఈ విషయంపై స్థానికులు వెంటనే రూరల్ రెవెన్యూ అధికారులను సమాచారం అందించారు. దీనిపై స్పందించిన ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఎం. మోహన్ బాబు ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకుని స్థల పరిశీలన చేశారు.రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 11లో మొత్తం 3.22 ఎకరాలు కాలువ భూమిగా నమోదు అయి ఉందని అధికారులు స్పష్టంచేశారు. ప్రభుత్వ భూమిగా నమోదై ఉండటంతో, ఇలాంటి ప్రదేశాల్లో అనుమతి లేకుండా ఎలాంటి పనులు చేపట్టరాదని అక్కడ ఉన్న వారికి అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.అయితే, వివాదాస్పద భూమిపై గతంలో ప్రభుత్వం తమకు పట్టాలు జారీ చేసిందని,ఈ విషయంలో న్యాయస్థానం కూడా తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని లబ్దిదారులు తెలిపారు.దీనికి సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నాయని, వాటిని సమర్పించడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. దీనిపై రెవెన్యూ అధికారులు స్పందిస్తూ సంబంధిత పత్రాలను తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించిన తర్వాతే దీనిపై వివరణాత్మక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.అంతవరకు ఈ భూమిలో ఏవిధమైన పనులు కొనసాగించరాదని రెవెన్యూ శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

ప్రజలు అప్రమత్తంగా ఉండండి

హెల్త్ సూపర్వైజర్ శివ శంకర్

విశాలాంధ్ర - రేణిగుంట: వాతావరణంలో మార్పు వచ్చింది అప్రమత్తంగా ఉండాలని రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ శివ శంకర్ తెలియజేశారు. మంగళవారం కరకంబాడి గ్రామపంచాయతీ పరిధిలోని గుండాల కాలవ నందు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమిష్టిగా వ్యాధుల నివారణ కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త, ఏ.ఎన్.ఎం .మంజుల, ఆశా కార్యకర్త మాధవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

తడ లో భారీ వర్షం

జాతీయ రహదారిపై వరద నీరు ట్రాఫిక్ కి అంతరాయం

విశాలాంధ్ర-తడ : బంగాళాఖాతంలో ఏర్పడ్డ దిత్వా తుఫాన్ ప్రభావంతో మంగళవారం తడలో భారీ వర్షం కురవడంతో జాతీయ రహదారిపై వరద నీరు ప్రవహించడంతో ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడుతోంది. వరద నీరు జాతీయ రహదారిపై ప్రవహిస్తుం డడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమై వరద నీరు రహదారిపై చేరడంతో తడ బిగ్ స్టే సమీపం లో బారీగా వరదనీరు చేరడం తో చెన్నై నుండి నెల్లూరు వైపు వెళ్ళే వాహన దారులు ట్రాఫిక్కు అంతరా యం ఏర్పడి ఇబ్బందులకు గురయ్యారు. ఆటోలు ,కార్లు ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్థానిక పోలీసులు జాతీయ రహదారి సిబ్బంది వరద నీరు వెళ్లేటట్లు చర్యలు చేపట్టి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నారు.

మా భూములకు పట్టాలి ఇవ్వండి

కలెక్టరేట్ ముందు దామినేడు రైతులు ఆందోళన

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా సమీక్ష నిర్వహిస్తున్న సమయంలో కలెక్టరేట్ ముందు తిరుచానూరు, దామినేడు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులకు మాట్లాడుతూ గతంలో వారి పూర్వీకులు ఇనాం భూములను సాగు చేసుకునేవారమన్నారు. ంవిన్యూ శాఖ అధికారి చొరవ తీసుకొని తిరిగి మా భూములకు పట్టాలు ఇవ్వాలని కలెక్టరేట్ ముందు తిరుచానూరు, దామనేడు రైతులు ఆందోళన నిర్వహించారు. బాధితులకు న్యాయం చేస్తా నని హామీ ఇచ్చారని బాధితుల సంఘం నాయకులు తెలిపారు.

అపోలోలో ఘనంగా ఫిజియోథెరపీ గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర - చిత్తూరు : అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్) పరిధిలోని కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ నిర్వహించిన 2020 బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. విద్యా ప్రమాణాల్లో నూతనోత్సాహాన్ని నెలకొల్పుతూ, వరుసగా వంద శాతం ఫలితాలు సాధిస్తూ, మెరుగైన ప్లేస్‌మెంట్‌లు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన ఈ కళాశాల నుంచి మరో బ్యాచ్ విజయవంతంగా పట్టాలు అందుకోవడంతో, మొత్తం క్యాంపస్ ఆనందోత్సాహాలతో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ "ఫిజియోథెరపీ పుట్టుక నుంచి జీవనాంతం వరకు ప్రతి దశలో కీలక పాత్ర పోషించే గొప్ప వైద్య రంగం. ప్రపంచవ్యాప్తంగా ఫిజియోథెరపిస్ట్‌లకు అవకాశాలు విస్తృతంగా పెరుగుతున్నాయి. ఈ సంవత్సరం పలువురు విద్యార్థులు అపోలో ఆసుపత్రులలోనే నియామకాలు పొందగా, మరికొందరు ఇతర ప్రముఖ వైద్య సంస్థల్లో ఉద్యోగాలు సాధించారని డా. కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్‌ఫ్రెడ్ జె. ఆగస్టిన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె. భాస్కర్‌రెడ్డి పాల్గొని గ్రాడ్యుయేట్లను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

బోధనా నైపుణ్యాల శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర - చిత్తూరు : అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్), మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ (ఎంఈయూ) ఆధ్వర్యంలో మూడు రోజుల బేసిక్ కోర్స్ ఇన్ మెడికల్ ఎడ్యుకేషన్ (బిసిఎంఈ) కార్యక్రమం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె. అగస్టిన్ మాట్లాడుతూ "మా సంస్థలో ఇది వరుసగా 5వ బిసిఎంఈ కార్యక్రమం. నాణ్యమైన వైద్య విద్యకు సమర్థవంతమైన బోధనా నైపుణ్యాలు అత్యంత కీలకం. అన్నారు. అకడమిక్ రీసర్చ్, కెరీర్ అభివృద్ధి కోసం ఈ కోర్సు అమూల్యమైనది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యారామకృష్ణన్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఎంఈయూ సభ్యులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఇంటరాక్టివ్ సెషన్స్, వర్క్‌షాపులు, గ్రూప్ యాక్టివిటీలతో శిక్షణ పొందనున్నారు.

ఘనంగా ఓబుల్ రెడ్డి శతజయంతి వేడుకలు

విశాలాంధ్ర-తడ : నిప్పో పరిశ్రమ వ్యవస్థాపకులు స్వర్గీయ పొట్టిపాటి ఓబుల్ రెడ్డి శత జయంతి వేడుకలను మంగళ వారం తడ నిప్పో పరిశ్రమ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ఆవరణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ క్వాలిటీ ఆపరేషన్ ఆఫీసర్ బి ఎల్ ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు. ఓబుల్ రెడ్డి శత జయంతి వేడుకల సందర్భంగా కార్మిక కుటుంబ పిల్లలచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా క్వాలిటీ ఆపరేషన్ ఆఫీసర్ బిఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన తడలో నిప్పో పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల ఎన్నో కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో తడ నిప్పో పరిశ్రమ ప్రతినిధులు కార్మికులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచాలి:ఏఐటియూసి

విశాలాంధ్ర-నగరి: ఆశ వర్కర్స్ యూనియన్ నింద్ర మండల ఆశా వర్కర్స్ సమావేశం యూనియన్ నాయకురాలు దివ్యభారతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈరోజు ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ఉన్న ప్రజలని వ్యాధుల పైన అవగాహన కల్పిస్తూ ఆరోగ్య పరంగా అప్రమత్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లాసహాయ కార్యదర్శి దివ్యభారతి పి హెచ్ సి నాయకులు సుశీల నాగమణి ఆశలు పాల్గొన్నారు

నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షులుగా నాగరాజు



విశాలాంధ్ర - వి. కోట: మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం కొత్త అధ్యక్షుడుగా బి. కే. రాజును ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక గంగమ్మ ఆలయంలో నిర్వహించిన మండల నాయి బ్రాహ్మణ సంఘం సమావేశం లో నియోజకవర్గ అధ్యక్షులు మోహన్, మండల గౌరవ అధ్యక్షులు కె. ఎస్.మూర్తి ల అద్యక్షతన నూతన కమిటని ఎన్నుకు న్నారు. ఉపాధ్యక్షులు గా శ్రీనివాసులు, కార్యదర్శి గాటి. ఆర్. మురళి, సహాయ కార్యదర్శి గా బి. ఎన్. వినోద్ కుమార్, కోశాధికారిగా యదుభూషణం లను ఎన్నుకోగా కార్యవర్గ సభ్యులు గా బి. యం. శంకరప్ప, బ్రహ్మయ్య, ఎన్. బి. కే. మణి, శ్రీనివాసులు, పరంధామయ్య, హరి, కె. ఎస్. బాలు లను ఎన్నుకున్నారు.

శ్రీకాళహస్తి అభివృద్ధికి సహకరించండి: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తిరుపతి కలెక్టరేట్ లో మంగళవారం ఇన్ ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో డీఆర్సీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించడంతో పాటు పలు అంశాలపై చర్చించారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్నందున గ్రామ పంచాయతీల డీలిమిటేషన్ కు అనుమతించాలని కోరారు. స్థానిక ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా ఈ విభజన చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లోని గ్రామీణ రోడ్లకు పలు చోట్ల వంతెనలు లేకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలంటే వాగులు, వంకలపై పెద్ద వంతెనలు నిర్మించడమే ఏకైక మార్గమన్నారు. వంతెనలు నిర్మాణానికి అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి విడుదల చేయించడానికి మంత్రి సహకరించాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కోరారు. అటవీ భూమి సేకరణకు అనుమతులు తెప్పించి సోమశిల-స్వర్ణముఖి అనుసంధాన కాలువ పనులు పూర్తి చేయడానికి సహకరిం చాలన్నారు. ఇక ఇటీవల వరుస తుఫానుల కారణంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రైతులు బాగా నష్టపోయారని వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించాలన్నారు. అదేవిధంగా వర్షం కారణంగా రోడ్లు బాగా దెబ్బతిన్నాయని వాటి మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయించాలని ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి కోరారు. ఇందుకు మంత్రి అనగాని సత్యనారాయణ సానుకూలంగా స్పందించారు.

శివాలయంలో వైసీపీ నాయకుని ప్రమాణం

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరులో వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య వివాదం రోజురోజుకూ ముదురు తోంది. వైసీపీ పట్టణ కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి తన ఇంటికి ఉచితంగా ఇసుక తోలించుకు న్నాడని టీడీపీ నేతలు సోమవారం ఆరోపించారు. దీంతో హేమంత్ కుమార్ రెడ్డి శివాలయంలో మంగళవారం చన్నీటి స్నానం చేసి తన ఇంటికి ఉచితంగా ఇసుక తోలుకోలేదని ప్రమాణం చేశారు. మొత్తానికి టీడీపీ, వైసీపీ నాయకుల ఆరోపణలు పట్టణంలో హాట్ టాపిక్ గా మారాయి

రోడ్డుకు అడ్డంగా నాటిన రాతి కుసాలు, కంచె

విశాలాధ్ర- కార్వేటి నగరం: కార్వేటినగరం మండలం డీఎం పురం పంచాయతీ పరిధిలో ఉన్న కరవాటికండిగ గ్రామానికి గత 50 సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లెకపోగా పొలాల మిద వెళ్లెవారు. అయితే 2014 సంవత్సరంలో రైతులు గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు కలిసి జిల్లా పరిషత్ నిధులతో రోడ్డుకు మట్టి రోడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ తులసి అన్నారు. అప్పటి ఎంపీడీవో శ్రీనివాస ప్రసాద్ సమక్షంలో రోడ్డు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుత కరవాటి కండిగ రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించి నెల క్రితంరోడ్డులో గుంతలు మట్టి పోసి చదును చేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ముని చంద్రయ్య, బాలాజీ ,ముని చంద్ర, మాధవ అనే రైతులు రోడ్డు కు అడ్డంగా రాతి కుసాలు నాటి చుట్టూ ఇనుప కమ్మీలతో ఎవరు వెళ్లకుండా అడ్డంగా నాటడం జరిగింది. దీంతో ఆ గ్రామానికి చెందిన విద్యార్థులు వ్యాపారస్తులు రైతులు ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఇదేవిధంగా చేయడంతో సర్పంచ్ జిల్లా కలెక్టర్కు మరియు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. వారు స్పందించి అప్పుడు తొలగించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న రెవిన్యూ అధికారులు అక్కడికి వెళ్లి మంగళవారంసర్వే నిర్వహించడం జరిగింది. అక్కడున్న రైతులు రాతి కుసాలు తొలగించకపోవడంతో గ్రామస్తులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాఅధికారులు స్పందించి రాతి కూసాల ను తొలగించి గ్రామసు లకు సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రమాదంతో ఎల్పీజీకి సంబంధం లేదు

- ఇండియా ఆయిల్ చీఫ్ జనరల్ మేనేజర్ వెట్రిసెల్వకుమార్

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతి జిల్లా వేలంపాడు గ్రామంలో ఇటీవల జరిగిన ప్రమాదంతో ఎల్పీజీకి ఎలాంటి సంబంధం లేదని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ చీఫ్ జనరల్ మేనేజర్ వీ వెట్రి సెల్వకుమార్ తెలిపారు. ఆ ప్రమాదం ఎల్పీజీ ట్యాంకర్ ట్రక్ పేలుడు వల్ల జరగలేదన్నారు. అధికారుల నుంచి అందిన సమాచారం ప్రకారం.. ఆ ప్రమాదం ఒక పరిశ్రమ ప్రాంగణంలో ఒక ప్రైవేట్ ఆపరేటర్ నైట్రోజన్‌తో వెసల్/ట్యాంక్‌కు ప్రెజర్ టెస్టింగ్ నిర్వహిస్తుండగా జరిగిందన్నారు. అందువల్ల ఆ ఘటనతో ఎల్పీజీకి ఎటువంటి సంబంధం లేదన్నారు.

గిరిజనులకు నగదు,నిత్యవసర సరుకులు అందజేత

విశాలాంధ్ర - చిట్టమూరు : గుణపాడు మామిడి చెట్ల నందు జీవనం సాగిస్తున్న గిరిజన కుటుంబాలను మంగళవారం తాసిల్దార్ నరేష్ పరామర్శించి తుఫాన్ పట్ల వాళ్ళకి అవగాహనా కల్పించారు. అవసరం అయితే తప్ప బయటకు రావద్దన్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే కంట్రోల్ రూమ్ నెంబర్ 9666091789 కు సమాచారం అందించాలని సూచించారు. రేషన్ సరుకులను డీలర్ ద్వారా అన్ని కుటుంబాలకు అందజేశారు. అనంతరం నిత్యఅవసర సరుకులు,కూరగాయలు అందజేశారు. 16 కుటుంబాలకు 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తాసిల్దార్ నరేష్ కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండండి: ఎస్సై

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వర్షాల కారణం చేత చెరువులన్నీ నిండుగా ఉన్నాయని, చెరువుల వద్దకు వెళ్లరాదని,విద్యార్థిని విద్యార్థులు స్కూలు ముగిసిన తర్వాత నేరుగా ఇల్లు చేరుకోవాలని, కరెంటు స్తంభాలు చెట్ల కొమ్మలకు కరెంట్ పాస్ అయ్యే ప్రమాదం ఉంది కాబట్టి, చెట్లను గాని కరెంటు స్తంభాలను గాని తాకరాదని సంబంధిత కరెంటు అధికారులకు ఇదివరకే ఫిర్యాదులు పంపడం జరిగిందని, వర్షాల కారణం చేత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వారు పత్రికాముఖంగా తెలియజేశారు.

శివాలయం అద్దె షాపులకు వేలం

విశాలాంధ్ర-పలమనేరు :శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం సంబంధించి సర్వేనెంబర్ 467 లో 16 సెంట్లు ఖాళీ స్థలమునకు 11 సంవత్సరంలకు మరియు రెండు సెంట్లు గల మూడు షాపు రూములకు మూడు సంవత్సరములకు బహిరంగ వేలం మంగళ వారం నిర్వహించారు. 8 లక్షల 81 వేల రూపాయలు ఆదాయం సమకూరినట్లు కర్నూలు దేవాదాయశాఖ ఉప కమిషనర్ పి గురు ప్రసాద్ తెలిపారు . ఈ వేలం కార్యక్రమంలో చిత్తూరు దేవాదా యశాఖ సహాయ కమిషనర్ చిట్టెమ్మ మరియు పి శశి కుమార్ తనిఖీదారు దేవాదాయ శాఖ మదనపల్లి డివిజన్ దేవస్థాన కార్యనిర్వా హణాధికారి కే కమలాకర్ దేవస్థాన పాలక మండలి చైర్మన్ ఆర్ మురళి కృష్ణ మరియు కమిటీ సభ్యులు. దేవస్థాన అర్చకులు మరియు సిబ్బంది మరియు స్వామివారి భక్తాదులు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయండి



విశాలాంధ్ర-కల్లూరు: ప్రమాదకర మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్ నిర్మించాలని గ్రామస్తులు కోరారు. మండలంలోని తుడుమువారిపల్లి గ్రామం మలుపు వద్ద మునుపు ఎన్నో ప్రమాదాలు చోటుచేసు కున్నాయని ఇక్కడ స్పీడ్ బ్రేకర్ నిర్మించాలని గ్రామస్తులు తెలిపారు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి ప్రమాదాలను నియంత్రించాలని కోరారు.

తిరుమలలో ఘనంగా చక్రతీర్థ ముక్కోటి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి మంగళవారం ఘనంగా జరిగింది. ప్రతి ఏడాదీ కార్తీక మాసంలో చక్రతీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.శ్రీవారి ఆలయ అర్చకులు, పరిచారకులు, భక్తులు ఉదయం మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ శ్రీ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామివారికి, ఆంజనేయస్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం చేపట్టి హారతి ఇచ్చారు. హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తవల్లభుడైన స్వామివారు తన సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండేలా ఆజ్ఞాపించడంతో ఈ తీర్థం చక్రతీర్థంగా ప్రసిద్ధిగాంచింది.వరాహ పురాణ నేపథ్యంలో తిరుమలలోని శేషగిరులలో వెలసివున్న 66 కోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైనవిగా చెప్పబడే సప్త తీర్థాలలో చక్రతీర్థం ప్రముఖ తీర్థంగా భాసిల్లుతోంది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఇంటి కోసం దరఖాస్తు చేసుకోండి : సింగల్ విండో అధ్యక్షుడు

విశాలాంధ్ర-కల్లూరు: అర్హులైన లబ్ధిదారులు పీఎం ఆవాస్ యోజన ఎన్టీఆర్ పథకాన్ని వినియోగించుకుని దరఖాస్తు చేసుకోవాలని సింగల్ విండ్ అధ్యక్షుడు ధనంజయ నాయుడు తెలిపారు. మండలంలో అర్హులైన లబ్ధిదారులు ఇంటికి దరఖాస్తు చేసుకోవాలని డిసెంబర్ 14 వరకే ప్రభుత్వం దరఖాస్తు గడువుని పొడిగించిందని దీనిని అర్హులైన లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలిపారు.

తెలుగుదేశం పార్టీ సమన్వయ సమావేశం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్య పాలెం తెలుగుదేశం పార్టీ నాయకుడు గౌరవనీయులు యుగంధర్ రెడ్డి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సమన్వయ సమావేశం టిడిపిలో ఉన్న ప్రతి కార్యకర్త, నాయకులందరూ పార్టీ అధిష్ఠానం కింద పనిచేయాల్సి ఉందని, అందువల్ల పార్టీపరంగా తీసుకుంటున్న అధిష్ఠాన నిర్ణయాలు కూడా అందరికీ శిరోధార్యమని టిడిపి ప్రత్యేక పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం వరదయ్యపాలెం ఆర్ఆర్ కళ్యాణ మండపంలో టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి సంస్థాగత ఎన్నికలపై కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థా యిలో స్థాయిలో గ్రామ కమిటీలు మొదలుమండల,జిల్లా,రాష్ట్రస్థాయి కమిటీల వరకు ప్రజాస్వామ్యబద్ధంగా కార్యకర్తల మెజార్టీ అభిప్రాయం మేరకు తుది నిర్ణయాలు ఉంటుం దన్నారు. తదనంతరం మరో పరిశీలకులు సురేష్ రాజు మాట్లాడుతూ నియోజక వర్గంలో పార్టీ పరంగా ఏదైనా సమస్యలు తలెత్తితే రోడ్డుపైకి రాకుండా అంతర్గతంగా చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు.టిడిపి పార్టీ ఎప్పుడు కూడా క్రమశిక్షణకు పెట్టింది పేరు అన్నారు. అయితే క్రమశిక్షణను ఉల్లంఘిస్తే మాత్రం ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన కుండ బద్దలు కొట్టారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నందకిషోర్ రెడ్డి నిర్మల్ దశరథన్ ఇంకా ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన ఆర్టీసి చైర్మెన్

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలంలోని మొరవపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పంపిణీ చేయడం జరిగినది. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందించడం జరుగుతున్నదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. టిడిపి శ్రేణులతో కలిసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి ప్రతినెలా ఒకటవ తారీఖునే పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతున్నదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు జరుగుతున్నవి, అనే విషయాన్ని పెన్షన్ దారులను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో సిసి రోడ్డు పనులు ముమ్మరం

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ పూర్తిస్థాయిలో సిసి రోడ్లను వేయడం జరుగుతుందని టిడిపి మండల అధ్యక్షులు ఉదయ్ కుమార్ పేర్కొన్నారు.రేగడిదిన్న పల్లి ఎస్సీ కాలనీలో సోమవారం ప్రారంభించిన సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. మారుమూల గ్రామాల్లోనూ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని, ఈ క్రమంలోనే దశలవారీగా మండల స్థాయిలో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రేగడిదిన్నె పల్లి గ్రామ ప్రజలు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కుప్పం ప్రాంతాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సీఎం ప్రత్యేక కృషి

ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు

విశాలాంధ్ర - రామకుప్పం : రాష్ట్రంలోనే కుప్పం ప్రాంతాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరమణులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ఆటోల పంపిణీ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆటోలకు పూజ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా మండల పరిధిలోని 22 పంచాయతీలకు ఈ ఆటోలు పంపిణీ చేశార వారు మాట్లాడుతూ మండల పరిధిలోని పంచాయతీల కు సుమారు 75 లక్షల విలువగల 22 ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేయడం జరిగిందని గ్రామాలలో ఈ ఆటోల ద్వారా ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ జరుగుతుందని అదేవిధంగా ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి ఆనంద రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ సింగిల్ విండో మాజీ చైర్మన్ సీతాపతి, రెస్కో సింగిల్ విండో చైర్మన్ మహ్మద్ రఫీ, గంటప్ప గౌడు, ఐటీడీపి మండల అధ్యక్షుడు సురేష్, ఆదిల్ బాషా, చాంద్ బాషా, బాలు, సుబ్రి, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణముఖి నది వంతెన పరిశీలన

విశాలాంధ్ర-చిట్టమూరు : మండలం పరిధిలోని గుణపాడు వద్ద స్వర్ణముఖినది వంతెనను మరియు జంగాలపల్లె స్వర్ణముఖి నది వంతెనను మండల ఎంపీడీవో ఉమామహేశ్వర రావు,తహశీల్దార్ నవీన్,ఎస్సై చిన్న బలరామయ్య పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. వరదలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజల అప్రమ త్తంగా ఉండాలన్నారు. తుఫాను ముప్పు తప్పే వరకు అందుబాటులో ఉండాలని కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలిస్తున్నారు. పలు సూచనలు ఇస్తున్నారు.ఈ క్రమంలో మంగళవారం స్వర్ణముఖి వంతెన నీటి ప్రవాహ ఉధృతిని, పరిశీలించారు.

భక్తులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం, ముసిలిపేడు గ్రామం వద్ద గల బతినయ్య కోనకు వెళ్లిన భక్తులు మార్గమధ్యంలో వరద నీరు ఉధృతిగా ప్రవహించడం వల్ల దారి తప్పి వారు అడవి లోనే చిక్కుకుపోయారు వారిని రక్షించి వెనుకకు రప్పించే ప్రయత్నంలో భాగంగా మంగళవారం ఏర్పేడు మండలం తహసీల్దారు, ఎంపీడీవోతో కలిసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్‌రెడ్డి పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ భక్తులు అందరూ క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. బాధితులను సాధ్యమైనంత త్వరగా కాపాడాలని తహసీల్దారు, ఎంపీడీవోను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, అరుణ్,అజిత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్
చైర్మన్‌ను కలిసిన జనసేన నేతలు

విశాలాంధ్ర-పుంగనూరు: జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రామ్స్ కమిటీ చైర్మన్ (కళ్యాణ్ శ్రీనివాస్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైనందుకు గాను ఆయనను మంగళవారం రోజున విజయవాడలోని కేంద్ర కార్యాలయంలో పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్న రాయల్ నియోజవర్గ నాయకులు కోలా సోమశేఖర్ సింగిల్ విండో చైర్మన్ పగడాల రమణ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఆ దేవదేవుని ఆశీస్సులతో ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో ఆయన సాధించాలని పుంగనూరు నేతలు ఆ దేవదేవుని కోరుకోవడం జరిగింది త్వరలోనే పుంగనూరు పర్యటన అంశంపై నాయకులతో చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల ఏఎంసి డైరెక్టర్ రెడ్డి శివా రాయల్ మంజునాథ్ కలిశారు.

ఎస్సీ ఎస్టీల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణం లోని ఎమ్మార్వో కార్యాలయం నందు ఎమ్మార్వో రాము ఎస్సీ ఎస్టీ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగింది. ముందుగా ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు కృపాకర్ నరసింహులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్ అందించాలని జీవో ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు మాత్రం ఎస్సీ కాలనీలో మాత్రమే ఉచిత విద్యుత్ అందిస్తున్నా రన్నారు ఎక్కడున్నా ఎస్సీలకు ఉచిత విద్యుత్ అందించాలని కోరడం జరిగింది అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు ఉచిత విద్య అందించాలని నిబంధన ఉన్నప్పటికీ ఏ ప్రైవేట్ స్కూల్లో కూడా ఉచిత విద్యా అందించలేదన్నారు. ఎస్సీ కాలనీలో మౌలిక వసతుల కల్పన కోసం అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

విశాలాంధ్ర-పెద్దపంజాణి :మండలంలోని తుర్లపల్లి పంచాయతీలో మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మెడికల్ కళాశాలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తుర్లపల్లి పంచాయతీలో వైయస్సార్ సిపి నాయకుల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తుర్లపల్లి పంచాయతీ సర్పంచ్ మురళి మాట్లాడుతూ ప్రభుత్వం పి.పి.పి. విధానంపై తప్పక పునరాలోచన చేసి ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సతీష్ నందగోపాల్ అమర నాథ్ సురేంద్ర సంతోష్ మహేష్ గిరిబాబు ప్రజలు పాల్గొన్నారు.

స్విమ్స్ విద్యార్థులకు క్విజ్, చర్చావేదిక పోటీలు

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, పద్మావతి మహిళా వైద్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని క్విజ్ పోటీలు నిర్వహించారు. "అంతరాయాన్ని అధిగమించడం ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చడం" అనే థీమ్‌పై వైద్య విద్యార్థినులకు చర్చావేదిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి కె నాగరాజ్, ప్రొఫెసర్ అంజు డి ఆడే, రవిశంకర్ వ్యవహరించారు.ఈ పోటీల్లో ఎంబిబిఎస్ మూడో సంవత్సరం విద్యార్థినులు ఎస్ దీపిక, షేక్ అఫ్రిన్, షేక్ షారిఖా దురీన్ ప్రతిభ కనబరిచి గెలుపొందారు. చర్చావేదిక పోటీల్లో ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని హిమాని సింగ్, మొదటి సంవత్సరం విద్యార్థిని సాకె శిరీష విజయం సాధించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంటరి ఏనుగు దాడిలో నష్టపోయిన రైతులు

విశాలాంధ్ర-కల్లూరు: పాళెం,కొంగర వారి పల్లి, పూరేడువారి పల్లి,చల్లావారిపల్లి,పాతపేట గ్రామాలలోని పలు రైతుల మామిడి తోటలపై ఒంటరి ఏనుగు తీవ్ర నష్టం చేయడంతో రైతులు చాలా దిగ్భ్రాంతికి గురయ్యారు. వీర నష్టం పట్ల ప్రభుత్వం నష్టపరిహారాన్ని ఇవ్వాలని కోరారు.

ఆపద్బాంధవుడు డా..! కోటేశ్వర బాబు

పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల వితరణ

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: భర్తను కోల్పోయి ఇద్దరు చిన్నపిల్లలతో ఆమె విలపిస్తోంది. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఆ కుటుంబానిది. ఈ పరిస్థితుల్లో ఇంటి పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలోనున్న ఆ కుటుంబానికి ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఎపీడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపల్లి కోటేశ్వరబాబు అపన్నహస్తం అందించి ఆపద్బాంధవుడిగా నిలిచారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో బైపాస్ రోడ్డుకు సమీపంలోని లంకమిట్ట ఎస్టీ కాలనీలో శివయ్యది నిరుపేద కుటుంబం. కూలీ పనుల చేస్తూ జీవనం సాగిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో శివయ్య ఆనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మరణించారు. దీంతో భార్య మునెమ్మ తన ఇద్దరి పిల్లలతో కలిసి దిక్కుతోచని స్థితిలో విలపిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న కోటేశ్వరబాబు సాయం చేయడానికి ముందుకొచ్చారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి నెల రోజులకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు మంగళవారం వితరణగా అందించారు. ఆ ఇద్దరి పిల్లలతోపాటు ఆమెకు కొత్త బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. పిల్లలకు చదువుకు తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి వితంతు ఫించను వచ్చేలా చేస్తానని భరోసా కల్పించారు. నిరుపేద కుటుంబానికి చేయూతను అందిండంలో మానవత్వం చూపిన కోటేశ్వరబాబుకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బండి కన్నయ్య, శైలజ, గంగయ్య, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

దొమ్మరి కులాన్ని దొరవంశముగా మార్చిన కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - పూతలపట్టు : దొమ్మర పల్లెలో దొమ్మరి కులాన్ని దొరవంశముగా మార్చుతూ కూటమి ప్రభుత్వం జీ ఓ విడుదల చేసిన నందులకు ఆ పల్లె ప్రజలు ముఖ్యంగా చదువుకుంటున్న విద్యార్థులు గుర్తించి గౌరవ ప్రదమైన పేరు పెట్టినందుకు ఊరి తరుపున కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియ జేశారు. పొలకల పంచాయతీ ఉప సర్పంచ్.బత్తల సురేంద్ర నాయుడు మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వం అని ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా ప్రభుత్వం ఇస్తున్న వృద్ధాప్య పింఛన్లు. వికలాంగుల పింఛన్లు.వితంతు పింఛన్లు.ఒంటరి మహిళ లకు ఇచ్చే పింఛన్లు ను సచివాలయం ఉద్యోగి జీవితతో కలసి పింఛన్ పంపిణీ చేసిన ఉప సర్పంచ్. బత్తల సురేంద్ర నాయుడు తదితరులు వున్నారు.

గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలం లక్ష్మీపురం గ్రామంలో అనుమానాస్పదంగా యువకుడు మృతి దేహం ఎవరు నివాసం లేని ఓ ఇంట్లో యువకుడు మృతి దేహం ఉన్నట్లు స్థానికులు మంగళవారం గుర్తించారు. పోలీసుల ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా స్థానికులు ఇచ్చిన విషయాలను బట్టి మృతుడు హరి 38 సంవత్స రాలుగా పోలీసులు గుర్తించారు. హరికి వివాహమై పిల్లలు లేరని స్థానికులు తెలిపారు. అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసును నమోదు చేసుకున్నారు. ఇంకను కొన్ని విషయాలు తేనాల్సి ఉన్నవని స్థానికులు తెలిపారు

బంగారమ్మకు ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగంం గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా కార్వేటినగరం చుట్టుపక్కల గ్రామస్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు. చాలామంది భక్తులు ఆలయం చుట్టూ వేపాకు ను చేతిలో పట్టుకొని మూడు ప్రదర్శనలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ భక్తులు యువత పాల్గొన్నారు.

గృహప్రవేశ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర-శాంతిపురం: కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం బెల్ల కోకిల గ్రామానికి చెందిన వెంకట్రామిరెడ్డి ఇంటి గృహప్రవేశానికి చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ జి శ్రీనివాసులు (వాసు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమను పలకరించడానికి వచ్చినటువంటి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలను ఆయన కలవడం జరిగినది.

చంద్రగిరి గంగమ్మ జాతరకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు

వర్షాల నేపథ్యంలో పారిశుద్ధ్యంపై ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ఆదేశాలు
పార్టీలతో సంబంధం లేకుండా స్థానిక ప్రజలకు విజ్ఞప్తి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా పార్టీలకతీతంగా జరగనున్న గంగమ్మ జాతర ఉత్సవాల ఏర్పాట్లపై చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల ప్రభావం ఉన్నందున, ముఖ్యంగా పారిశుద్ధ్యం (శానిటేషన్) మరియు భద్రతా చర్యల్లో ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను, పంచాయతీ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం, ఎమ్మెల్యే సహకారం జాతరకు ముందుగా, నాలుగు గంగమ్మల పిన పెద్దలు/ ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నాని ని మర్యాద పూర్వకంగా కలసి ఆహ్వానించారు. ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. సమావేశంలో ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ జాతర విజయవంతంలో పంచాయతీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. వర్షాలు పడుతున్నందున, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా సిబ్బంది ఉత్సవాలు జరిగే ప్రాంతాలలో నిరంతర పరిశుభ్రత ఉండేలా చూడాలి. శానిటేషన్ లోపాలు ఎక్కడా లేకుండా, నిత్యం పర్యవేక్షించాలి. జాతర ప్రాంతంలో చెత్త త్వరగా తొలగించి, పారిశుద్ధ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని మురుగు నీరు నిల్వకుండా చూడాలన్నారు. ఫాగింగ్ (పొగ) యంత్రాల ద్వారా దోమలు, కీటకాలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు స్వచ్ఛమైన తాగునీటిని మాత్రమే అందించేలా అధికారులు పర్యవేక్షించాలి. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చూసుకోవాలని, లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడకూడదని, ఎటువంటి అవాంఛనీయ అల్లరి ఘటనలకు తావు ఇవ్వకుండా పకడ్బందీ భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పట్టణానికి అతి ముఖ్యమైన పండుగ కావున అన్ని రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు ఉత్సవాల నిర్వహణలో సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. బయట నుంచి వచ్చే భక్తులతో సఖ్యతగా ఉండి, జాతర సవ్యంగా జరిగేందుకు పట్టణవాసులు తమ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆర్టీసి యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు డిపోలో ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ సర్వ సభ్య సమావేశం మంగళవారం పుత్తూరు ఏపీఎస్ఆర్టీసీ డిపోలో చంద్ర అధ్యక్షతన నిర్వహించారు. సమావే శంలో కమిటీకి మార్పులు చేసి నూతన బాధ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డిపో అధ్యక్షుడిగా కండక్టర్ పి.ఏ.చలపతి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డ్రైవర్ ఎస్.వి.రావు ఎంపికయ్యారు. జాయింట్ సెక్రటరీగా కండక్టర్ వి.రమేశ్, ప్రచార కార్యదర్శిగా కండక్టర్ యన్. శంకర్ అయ్యప్ప, ట్రెజరర్‌గా కండక్టర్ యం. జీవకుమార్ బాధ్యతలు స్వీకరించారు. అకస్మిక ప్రమాదాల కమిటీ కన్వీనర్‌గా జీ. రజినీ, మహిళా వింగ్ కన్వీనర్‌గా పి. దేవిక ఎంపికయ్యారు.ఈ కార్యక్ర మానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. మురగమ్మ, జిల్లా అధ్యక్షుడు జి.ఆర్. చంద్ర, జిల్లా కార్యదర్శి వి. మస్తాన్, జిల్లా ప్రచార కార్యదర్శి జే. సతీష్ నాయుడు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎస్ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ సాధ్యం

విశాలాంధ్ర- పుత్తూరు : ఎయిడ్స్ వ్యాధిని కేవలం సరైన అవగాహనతోనే అరికట్టవచ్చుని స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీలమ్మ అన్నారు. మంగళవారం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి.కేంద్రంలో.హెచ్ఐవి -ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ ప్రమీలమ్మ, సమాజంలో ఎయిడ్స్ గురించి ఇంకా తప్పుదారుణాలు ఉన్నాయని, ప్రతి వ్యక్తి శాస్త్రీయ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. అనంతరం పదిమంది బాధితులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, న్యూట్రిషన్ పౌడర్, దుప్పట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఐసిటిసి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, కౌన్సిలర్ చెంచమ్మ, ఎల్.టి. సోమశేఖర్, స్టెప్స్ ప్రాజెక్ట్ మేనేజర్ కళైవాణి, ఔట్రీచ్ వర్కర్లు భువనేశ్వరి, అరుణలత, అరుళ్ పాల్గొన్నారు.

వయోవృద్ధులకు సహాయ పరికరాలు

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలంలో గత నెల 26వ తేదీన వికలాంగ, వయోవృద్ధులకు సహాయ పరికరాల అవసరం ఉన్న వారిని కాన్పూర్ డాక్టర్లచే ఎన్నికచేయడం జరిగినది. మండలంలో ఈ శిబిరానికి 1,250 మంది హాజరు కాగా ఇందులో 870 మందికి పరికరాలు అవసరం ఉన్నట్లు గుర్తించడం జరిగినది. ఈ పరికరాలకు గాను 1.20 కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని,ఈ పరికరాలను కాన్పూర్ కు చెందిన అల్మీకో సంస్థ వైద్యులు పరీక్షించి పంపుతారని ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్ తెలియజేశారు.

గ్రామంలో విద్యుత్ లైన్ మరమ్మత్తులు: ఏఈ

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు : వారానికి ఒక రోజు ఎంపిక చేసిన గ్రామంలో విద్యుత్ లైన్లపై అడ్డంకులు తొలగింపు, పనులు చేస్తామని ఆవల కొండ విద్యుత్ శాఖ ఏఈ తనిగవేలు అన్నారు. జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం విద్యుత్ సిబ్బంది మార్నింగ్ వాకింగ్ కార్యక్రమంలో భాగంగా తూగుంద్రం, తూగుంద్రం దళిత వాడలో లూజ్ లైన్ లు బాగుచేయడం, ఈ కార్యక్రమంలో ఎల్ ఐ గజేంద్ర, లైన్ మ్యన్ సుబ్రహ్మణ్యం, టిడిపి జిల్లా క్రిస్టియన్ సెల్ కార్యదర్శి శాంత కుమార్, టిడిపి జిల్లా టిఎన్టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు నీరజక్షల రెడ్డి, టిడిపి మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర, పాల్గొన్నారు.

అకడమిక్ ఇన్స్పెక్టర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు జడ్పీ బాయ్స్ హై స్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ సంస్కృతం పోస్ట్ -1 ఖాళీగా ఉన్నది. సదరు పోస్టుకు కు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ నియామకానికి పత్రికా ప్రకటన జారీ చేయడమైనది. పోస్టుకు కావలసిన అర్హతలు జనరల్ క్వాలిఫికేషన్, ప్రొఫెషనల్ క్వాలిఫికేషన్ జీతం 12,500 పనిచేయవలసిన కాలం డిసెంబర్ 2025 నుంచి ఏప్రిల్ 2026 వరకు మొత్తము ఐదు నెలలు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఎం ఆర్ సి కి సమర్పించవలసిన ఆఖరు తేదీ 5 12 2025 ఇందు వెంట అప్లికేషన్ ఫారం ను జత చేయడమైనదిమండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు పేర్కొన్నారు.

పశువులను ఢీకొన్న రైలు- పది పశువులు మృతి

విశాలాంధ్ర - పూతలపట్టు : కలిగిరి వెంకటేశ్వర స్వామి కొండపై ఉన్న పశువులను ఉదయం మూడున్నర గంటల ప్రాంతంలో 10 ఆవులను రైలు ఢీకొంది. కొంత మంది స్థానికుల వివరాల మేరకు ప్రతినిత్యం కలికిరి కొండపై నుంచి అమ్మే పెళ్లి కొత్తూరు గ్రామ పొలాల వద్దకు వచ్చి గుంపులు గుంపులుగా పశువులు వస్తుందని సుమారు 50 పశువుల వరకు మృతి చెంది ఉంటుందని తెలియజేశారు.

గ్రామీణ రోడ్లను శాశ్వత నిర్మాణం చేపట్టాలి:సిపిఐ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: అస్తవ్యస్తంగా ఉన్న గ్రామీణ రోడ్లు నిర్మాణం శాశ్వత పరిష్కారం చేపట్టాలని మండల సిపిఐ కార్యదర్శి కత్తి ధర్మయ్య మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో మైలు నుండి రోడ్డు జంబు గోళం గ్రామాలకు వెళ్లే రోడ్డు గుంతల మయమై ప్రయాణించడానికి సాధ్యం కాని స్థితిలో ఉన్న రోడ్లు ప్రభుత్వం బాగు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు. ఆలత్తూరు, తిమ్మ భూపాలపురం, పెద్ద పాలివేడు గ్రామానికి వెళ్లే రోడ్డు తో పాటు పలు గ్రామాలకు వెళ్లే గ్రామీణ రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి.రోడ్డు గుంతలు పడ్డాయన్నారు. వర్షం పడితే గుంతలో నీరు చేరి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. రాకపోకలు కొనసాగించాలంటే భయాందోళన కలుగుతుంది అన్నారు. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తో పాలన కొనసాగిస్తున్నది.గుంతల మయమైన రహదారి నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి గ్రామాల అభివృద్ధికి గ్రామీణ రోడ్ల పురోగతికి శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. చూతూ మంత్రంగా పనులు చేపట్టకుండా శాశ్వత రోడ్డు నిర్మాణం చేయాలన్నారు. లేని పక్షంలో సిపిఐ ఇతర పార్టీలను కూడగట్టుకుని నిరసన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం విజయవంతం అయిందని చంద్రగిరి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ లోకేష్ రెడ్డి తెలిపారు. పార్టీ చేపట్టిన సంస్థాగత నిర్మాణ కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జి బిరాల లోకేష్ రెడ్డి అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ చిత్తూరు జిల్లా అబ్జర్వర్ డాక్టర్ జయకుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. లోకేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మండల స్థాయి మరియు గ్రామస్థాయిలో బలోపేతం చేస్తూ రాబోవు రోజుల్లో జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిరాల లోకేష్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, డాక్టర్ జయ కుమార్ మాజీ ఎంపీ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ చిత్తూరు జిల్లా అబ్జర్వర్, దుర్గారెడ్డి రాంభూపాల్ రెడ్డి ఏ పి సి సి వైస్ ప్రెసిడెంట్ చిత్తూరు జిల్లా ఇంచార్జ్, డాక్టర్ దామోదర్ ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్, పోటుగారి భాస్కర్ చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్, టిక్కీ రాయల్ చిత్తూరు సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మరియు చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్వీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.నాగరాజునాయుడు సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం ఎస్వీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఆర్ ఆర్ సీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగరాజునాయుడు మాట్లాడుతూ... ముందు జాగ్రత్తతో ఎయిడ్స్ ను నివారించవచ్చన్నారు. విచ్చలవిడి శృంగారంతో ఎయిడ్స్ బారిన పడే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. ఎయిడ్స్ నివారణకు ప్రభుత్వాలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎయిడ్స్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నరసింహవర్మ, అధ్యాపకులు డాక్టర్ టి.గంగారాం, డాక్టర్ రాజేంద్ర, ఆర్ఆర్ సీ సమన్వయకర్త డాక్టర్ ఆర్. చంద్రమౌళి, డాక్టర్ పరంధామయ్య, డాక్టర్ సుధీర్, డాక్టర్ సునీత, డాక్టర్ తులసి, శివలక్ష్మి, గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ పంపిణి : ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర - తిరుపతి : అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ ను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పేదల కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్లు ను ప్రభుత్వం పునః ప్రారంభించింది అని ఆయన తెలిపారు. 10వ డివిజన్ పరిధిలోని 35వ రేషన్ షాప్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం ఉదయం పునః ప్రారంభించారు. కార్డు దారులకు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి బియ్యం పంపిణీ చేశారు. పేదల సంక్షేమమే కోసం ప్రభుత్వం ఉచితంగా బియ్యం అందిస్తోందని ఆయన చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందని ఆయన తెలిపారు. విధ్వంసం అయిన రాష్ట్రాన్ని సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువనాయకులు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు పునర్ నిర్మిస్తున్నారని ఆయన చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నింటినీ ఏడాదిన్నర లోపే అమలు చేసిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదని ఆయన తెలిపారు. ఎన్నికల్లో కష్టపడిన ప్రతి ఒక్కరినీ గుర్తించుకుని న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా, టీడీపీ క్లస్టర్ ఇంచార్జీ పులిగోరు మురళీ, బీజేపీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, ఎన్డీఏ నాయకులు భరణి యాదవ్, రాజా రెడ్డి, వెంకటేశ్వర్లు, ఈతమాకుల హేమంత్ యాదవ్, గంగమ్మ గుడి ఆలయ పాలకమండలి సభ్యులు రుద్ర కిషోర్, ఆనంద్ గౌడ్, రామకృష్ణా తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి:ఎస్పై

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: గత నాలుగు రోజులుగా దిత్వా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రమాదకర వంతెనలు, బ్రిడ్జిలు, కల్వర్టుల వద్ద పోలీస్ సిబ్బందితో మండలంలో ఎస్సై హరిప్రసాద్ మంగళవారం పరిశీలించారు. మండలంలో ప్రమాదకరంగా ఉన్న వంతెనలు మార్గం ద్వారా పాడి రైతులు, మేత కోసం మూగజీవాలను తీసుకెళుతున్న కాపరులు, ప్రజలు అత్యవసరమైతే తప్ప గృహాల నుండి బయటకు రాకుండా పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిత్వా తుపాన్ ఏపీ తీరాన్ని వణికిస్తోంది. ముఖ్యంగా చెన్నై నుంచి ఏపీ తీర వ్యాప్తంగా ఇప్పటికే భారీ గాలులు వీస్తున్నాయి. చెన్నై సమీపంలో తుపాన్ తీరం దాటనున్న నేపథ్యంలో ప్రభావం మండలంలో తీవ్రంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు వరద నీటి ప్రవాహ పరివాహ ప్రాంత రైతులను ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా వేస్ట్ వరత్తూరు, కారణి గ్రామాల మధ్య ఉన్న నక్కల కాలువ నీటి ఉధృతకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచనలు అందించామన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రయత్నం చేయడానికి అవసరమైన సహాయ చేపట్టడానికి ప్రజలకు వివరిస్తున్నామన్నారు. అవసరమైన చోట సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. భారీ వర్షాలు కు రోడ్లపై ప్రవహిస్తున్న వాగులు వంకలు, రెవెన్యూ మరియు సచివాలయం అధికారులు సహాయంతో ఏర్పాట్లు చేయడానికి పరిశీలిస్తు న్నామ న్నారు. మండల ప్రజలు అవసరమైన మేరకు బయటికి రావాలని వివరించారు. ఈయన వెంట పోలీసు బృందం పాల్గొన్నారు.

మండలంలో ఎడతెరిపిలేని వర్షం

విశాలాంధ్ర- చిట్టమూరు :దిత్వా తుఫాన్ ప్రభావంతో మూడు రోజుల నుంచి చిట్టమూరు మండల పరిధిలో ఎడతెరిపిలేని వర్షం కురవడంతో జనజీవనం స్తంభించింది.ప్రజలు ఇండ్లకే పరిమిత మయ్యారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఈదురు గాలులతో మోస్తారు వర్షం, కురవడంతో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.జనాభా ఎప్పుడు రద్దీగా ఉండే కొత్తగుంట ప్రాంతం,ఈ వర్షం ప్రభావంతో నిర్మానుష్యంగా దర్శనమిస్తుంది. తుఫాను తీవ్రత తగ్గుముఖం పట్టే వరకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు తెలియజేస్తున్నా

మల్లేశ్వరాలయంలో కార్తీక పూజలు

విశాలాంధ్ర- గంగాధర నెల్లూరు : మండల పరిధిలోని కొట్రకోన గ్రామంలో వెలసిన మల్లేశ్వర స్వామి ఆలయంలో డిసెంబర్ 1,8,15 తేదీలలో వచ్చు సోమవారాలు మహా రుద్రాభిషేకం, అఖండ దీపం, దీపారాధన వంటి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడునని ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు, ప్రధాన కార్యదర్శి యుగంధర్ ఆచారి తెలిపారు. అలాగే మూడవ తేది కార్తికదీపం కార్తీకదీప ఉత్సవం, మహా రుద్రాభిషేకం, అఖండ దీపం, జ్వాలాతోరణం మరియు దీపోత్సవం ఘనంగా నిర్వహించబడునని ఈ కార్యక్రమాలలో ప్రజలు పాల్గొని మహాశివుని కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

దాహార్తిని తీరుస్తున్న నల్లారెడ్డి చారిటబుల్ ఫౌండేషన్

విశాలాంధ్ర - చిట్టమూరు : తాగునీటి కోసం తల్లడిల్లిన పల్లెల్లో తాగునీరు అందించాలన్న సంకల్పం దశాబ్దాల పాటు విలవిల లాడిన జనం గొంతు తడపడమే లక్ష్యంగా గ్రామాలకు త్రాగునీరు అందించేందుకు దువ్వూరు బాలచంద్రారెడ్డి,దువ్వూరు నల్లారెడ్డి చారిటబుల్ ఫౌండేషన్ ఏర్పాటుచేసి చిట్టమూరు మండలంలోని గ్రామ గ్రామానికి త్రాగునీరు అందిస్తున్నారు. నల్లారెడ్డి ఫౌండేషన్ మండలంలోని తీర ప్రాంత గ్రామాలైన మల్లాం, పల్లంపర్తి,కొక్కు పాలెం కోగిలి,పేరంటాల మిట్ట,సోమసముద్రం,వారికి వరంగా మారింది.త్రాగునీటి కోసం అల్లాడుతున్న వందలాది కుటుంబాలకు గొంతు తడుపుతున్న నల్లారెడ్డి చారిటబుల్ ఫౌండేషన్ సేవలను మండల ప్రజలు కొనియాడుతున్నారు.

వాగు సమీపంలో శాశ్వత బారికేడ్లు ఏర్పాటు:తాసిల్దార్

విశాలాంధ్ర - చిట్టమూరు :దిత్వా తుఫాన్ కారణంగా చిట్టమూరు మండలంలోని లోతట్టు ప్రాంతాలు,గొయ్యల వాగును తాసిల్దార్ మల్లి నవీన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమా మహేశ్వర రావు,ఇతర శాఖల అధికారులు పరిశీలించారు. తాసిల్దార్ మల్లి నవీన్ స్థానిక ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులు,ప్రమాదాలు సంభవించినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. గతంలో తుఫాను కారణంగా ఏర్పడిన ప్రమాదాలను గుర్తుంచుకొని స్థానికులు అప్రమత్తంగా ఉండాలని,ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా బాలచంద్రారెడ్డి బిల్డింగ్ వద్ద ప్రమాదకరమైన వాగు సమీపంలో శాశ్వతమైన బారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

నీట మునిగి పంట పొలాలు..ఆందోళనలో రైతులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : గత శనివారం నుండి దిత్వా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మంగళవారం గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి పంట పొలాలు వరద నీటికి పూర్తిగా మునిగి చెరువులను తలపిస్తున్నాయి. వరద ప్రవాహానికి పొలాల్లో నీళ్లు నిలిచిపోవడంతో రైతులకు భారీ ఆర్థిక నష్టాన్ని కలిగి చేస్తున్నది. అదునుకు వరి పంట నాటుకున్న రైతులు వర్షం కారణంగా దెబ్బతిన్నది. తుఫాను కారణంగా మండలంలో వాగులు చెరువులు ఉప్పొంగి పరువలు తొక్కుతున్నాయి వరదనీటి కారణంగా పంటపొలాలు బాగా దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ముక్కంటి సేవలో దేవాంగ సంఘం నేతలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం ఏపీ దేవాంగ సంఘం నేతలు వుటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, బండారు ఆనంద్ ప్రసాద్, పిచ్చుక శ్యామ్, చింతబట్ల గంగ సత్యనారాయణ దర్శించుకున్నారు. రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు పులి రామచంద్ర వీరికి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి...స్వామి,అమ్మవార్ల జాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అంగన్వాడి వర్కర్లకు బలవంతంగా ఎలక్ట్రికల్ సైకిళ్లు కొనుగోలు చేయించే ప్రయత్నాన్ని విరమించాలి

ఐ.సి.డి.ఎస్ అధికారుల వేధింపులు మానుకోవాలి
ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు

విశాలాంధ్ర -చిత్తూరు: అంగన్వాడీ కార్యకర్తల ద్వారా బలవంతంగా ఎలక్ట్రికల్ సైకిలను కొనుగోలు చేయించాలన్న ప్రయత్నాన్ని ఐసిడిఎస్ అధికారులు విరమించుకోవాలని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజ్ డిమాండ్ చేశారు. నెల వేలాది రూపాయలుజీతాలు తీసుకుంటున్న వారే ఎలక్ట్రికల్ వాహనాలు కొనలేక ఇబ్బందులు పడుతుంటే చిత్తూరు జిల్లాలోని అంగన్వాడీ వర్కర్లు కు హెల్పర్లుకు ప్రభుత్వం ఇస్తున్న అతి తక్కువ వేతనముతో జీవనం సాగిస్తు తమ కుటుంబాలను పోషించుకుంటూ బ్రతుకు ఈడుస్తున్న అంగన్వాడి వర్కర్లును హెల్పర్లు ను, మినీ అంగన్వాడి నుండి మెయిన్ అంగన్వాడి పదోన్నతి పొందిన అంగన్వాడి వర్కర్లను చిత్తూరు జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎలక్ట్రికల్ సైకిల్ ను కొనమని బలవంతం చేయడం సరికాదన్నారు ప్రస్తుతం ఉన్నటువంటి ధరలు కనుగుణంగా వేతనాలు లేకపోవడంతో ఇప్పటికే వారి కుటుంబాలు ఇబ్బందులకు గురి అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు .ఇలాంటి తరుణంలో అధికారులు ఎలక్ట్రికల్ సైకిల్ కొనుగోలు చేయమని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎలక్ట్రికల్ సైకిల్ కంపెనీకి సంబంధిత అధికారులు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నట్లు అనుమానాన్ని వ్యక్తం చేశారు .చిత్తూరు జిల్లాలోని అంగన్వాడీ వర్కర్లు ను ఎలక్ట్రికల్ సైకిల్ కొనుగోలు చేయమని అధికారులు బలవంతం చేయడం షరతులు విధించడం మానుకోవాలని లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

మంత్రి లోకేష్‌ని కలిసిన ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణ

విశాలాంధ్ర-కల్లూరు: మండలంలోని అభివృద్ధి కార్యక్రమాల గురించి మరియు దళిత గ్రామాలను అభివృద్ధి చేయాలని మంత్రి లోకేష్ ని గౌరవప్రదంగా కలిసి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణ తెలిపారు.

రాహు-కేతు పూజల్లో ప్రద్యుమ్న దంపతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యదర్శి ప్రద్యుమ్న కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఆలయ ఈవో బాపిరెడ్డి వీరికి సంప్రదాయంగా స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకున్నారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి... స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దారు జనార్ధనరాజు, ప్రోటోకాల్ ఏఈవో మోహన్, ఏపీఆర్వో రవి, తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుడిపాల హైవేపై తృటిలో తప్పిన ఘోర ప్రమాదం

సిగ్నల్ లైట్లు సూచిక బోర్డుల లేమితో వరుసగా ప్రమాదాలు
సర్వీస్ రోడ్డు లేక ప్రమాదాల నిలయంగా మారుతున్న గుడిపాల

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల హైవే పరిధిలో మరో ప్రమాదం తృటిలో పెద్ద విషాదాన్ని తప్పించింది. రాత్రి సుమారు 1 గంట 15 నిమిషాల సమయంలో వేలూరు వైపు నుండి చిత్తూరు దిశగా వస్తున్న బస్సు, చిత్తూరు నుంచి చిత్తపార గ్రామానికి తిరుగుతున్న ఆటోను గుడిపాల క్రాస్-చిత్తపార రోడ్ వద్ద ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్‌కు తీవ్ర రక్తగాయాలు కాగా, అతడిని వెంటనే చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గుడిపాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గత 15 రోజుల్లో ఇదే ప్రాంతంలో నాలుగు ప్రమాదాలు చోటు చేసుకొని ఇద్దరు దుర్మరణం చెందడం పలువరకి తీవ్ర గాయాలు పాలవడం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. హైవేపై సిగ్నల్ లైట్లు, హెచ్చరికా బోర్డులు లేకపోవడంతో పాటు రోడ్డు ఇరువైపులా ఉండే బ్యానర్లు, ఫ్లెక్సీలు వాహనదారుల దృష్టిని మళ్లిస్తున్నాయి. సర్వీస్ రోడ్డు లేకపోవడం కూడా ప్రధాన కారణంగా నిలుస్తోంది. సంబంధిత హైవే అధికారులు సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. వెంటనే సిగ్నల్ లైట్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, సర్వీస్ రోడ్డు నిర్మాణంపై దృష్టి పెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

నగరి నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో చేర్చేందుకు కృషి: రెవెన్యూ మంత్రి

నగరి ప్రజల తరఫున వినతిపత్రం ఇచ్చిన పోతుగుంట విజయ్ బాబు

విశాలాంధ్ర - పుత్తూరు : తిరుపతి జిల్లా నగరి నియోజకవర్గంలోని విజయపురం, నింద్ర, నగరి మండలాలను తిరుపతి జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, తిరుపతి జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు.ఈ విషయమై టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు మంగళవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వ విభజనలో నగరి నియోజకవర్గంలోని మూడు మండలాలను చిత్తూరు జిల్లాకు, పుత్తూరు వడమాలపేటలను తిరుపతి జిల్లాకు కలపడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడిందని ఆయన తెలిపారు.విజయపురం, నింద్ర మండలాల ప్రజలు చిత్తూరు కలెక్టర్ కార్యాలయానికి సుమారు 100 కిలోమీటర్లు ప్రయాణించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు, ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబిస్తూ నగరి నియోజకవర్గం మొత్తాన్ని తిరుపతి జిల్లాలోనే ఉంచాల్సి ఉన్నదని కోరారు.

జాతీయస్థాయి బేస్బాల్ పోటీలకు క్రీడాకారుడు ఎంపిక

విశాలాంధ్ర- నారాయణవనం : పుత్తూరులోని కళ్యాణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న పి. హేమంత్ 29వ తేదీ నుండి 1వ తేదీ వరకు చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరహించిన అండర్ 14 బేస్ బాల్ పోటీలలో చిత్తూరు జిల్లా నుండి ప్రాతినిత్యం వహించి మంచి క్రీడా ప్రతిభను చాటి చిత్తూరు జిల్లా మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని బంగారు పథకాన్ని సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని అలాగే 8వ తరగతి చదివే మోహన ప్రియ పోటీలలో పాల్గొని రెండ స్థానాన్ని కైవసం చేసుకొని వెండి పతకాన్ని సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి ఆనందబాబు తెలిపారు. వచ్చే నెల జనవరి 2వ తేదీ నుండి డిల్లీలో జరిగే జాతీయ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుతో కలసి పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు జయప్రకాష్ తెలిపారు. ఈ ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు క్రీడాకారులను, క్రీడాకారులను ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులు జయప్రకాష్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాంచన, నీరజ, వేమయ్య, షకీలా రామకృష్ణ భానుమతి శ్రీ రేఖ పాల్గొన్నారు.

కలెక్టరేట్ కు నిరసన సెగ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: గూడూరు నియోజకవర్గాన్ని కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని, లేక నెల్లూరు జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ గూడూరు జేఏసీ చైర్మన్ దశరధరామిరెడ్డి నేతృత్వంలో, పెద్ద సంఖ్యలో స్థానికులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేరి, జిల్లా ఇన్చార్జి, రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్ ను కలిసి వినత పత్రం సమర్పించాలని, కలెక్టరేట్ ముందు ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే శెట్టిపల్లి ప్రాంతంలో తమ ప్లాట్లను ల్యాండ్ పూలింగ్‌లో చేర్చలేదని, వాటిని చేర్చించి పట్టాలు ఇవ్వాలని కోరుతూ, శ్రావణ్ నేతృత్వంలో శెట్టిపల్లి లేఅవుట్ బాధితులు కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. మంత్రి జిల్లా సమక్ష అనంతరం మంత్రిని కలిసి తమ విన్నపాన్ని వినతిపత్రం రూపంలో సమర్పించారు.

చేనేత కార్మికులను వెంటనే ఆదుకోవాలి

విశాలాంధ్ర-గూడూరు : తుఫానుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ రాయవరపు శ్రీనివాసులు తెలియజేశారు.గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నియోజకవర్గ చేనేత కార్మిక సంఘ నాయకులతో కలిసి వారు నిరసన వ్యక్తం చేశారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం గూడూరు నియోజకవర్గ చేనేత కార్మిక సంఘ నాయకులు తుఫానుల కారణంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏ.ఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ రాయవరపు శ్రీనివాసులు మాట్లాడుతూ గత అక్టోబర్ నెల నుండి తుఫానుల కారణంగా కురిసిన భారీ వర్షాలకు చేనేత మగ్గం గుంటల్లో నీరుచేరి నియోజక వర్గంలోని గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లోని గ్రామాల్లో ఉన్న చేనేత కార్మికులు పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఓటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేనేత కుటుంబాలకు సంవత్సరానికి 25.వేల రూపాయలు నగదు, 200 యూనిట్ల కరెంటు ఇస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేసి, ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘాల నాయకులు నారా వెంకటప్పయ్య, జె మురళి, కన్న బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.